W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

6-4-2026

వరంగల్






## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఓ సిటీ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తన నివాసంలో బీజేపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ అనునిత్యం దేశ రక్షణ, దేశాభివృద్ధి , ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ అని పేర్కొన్నారు.




## 4వ రోజుకు చేరుకున్న గోవిందుని రథయాత్ర

ప్రసిద్ధ శ్రీ గోవిందరాజుల స్వామి వారి పెద్ద రథోత్సవం నాలుగవ రోజు నగర పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. ఈ రథయాత్ర చివరి అంకానికి చేరుకుంది , తీర్థంతో అర్చక స్వాములు వద్దనుండి స్వామీ వారికి స్వాగతం పలుకగా చిన్న రథంతో దోపోత్సవం చేసి రథాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు ముదిరాజు రథసారథి చింతాకుల సునీల్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో ముందుకు నడిపించారు.




## ఆరోగ్యానికి దివ్య ఔషధం యోగ సాధన

ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్ లోని నెరేళ్ల వేణుమాధవ ఆడిటోరియంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరై యోగా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాకారం చేసేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన పార్లమెంట్‌లో దళితుల సమస్యలపై నిరంతరం గళమెత్తి, సుమారు 34 ఏళ్లపాటు ఉప ప్రధానిగా, కేబినెట్ మంత్రిగా సేవలందించిన మహానేత అని గుర్తుచేశారు.

హనుమకొండ మహా

మహా పత్రిక

# ఆరోగ్యానికి దివ్య ఔషధం యోగ సాధన

## హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**హనుమకొండ మహా:** ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్‌లోని నెరేళ్ల వేణుమాధవ ఆడిటోరియంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరై యోగా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో యోగా సాధన ఎంతో ముఖ్యమని, ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టి యోగా వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని






పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ సిహెచ్ఓ రాజిరెడ్డి, ఉప కమిషనర్ సమ్మయ్య, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ గోపాల్ రెడ్డి, కంది శ్రీనివాస రెడ్డి, యోగా గురు హనుమంతు, వాకర్ల, సైకిల్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## బీజేపి జెండాను ఆవిష్కరించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఓ సిటీ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తన నివాసంలో బీజేపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ అనునిత్యం దేశ రక్షణ, దేశాభివృద్ధి , ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ అని పేర్కొన్నారు. పార్టీ స్థాపన నుండి ఇప్పటి వరకు దేశానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, బీజేపీ సిద్ధాంతాలకు ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు.

# ఆపదలో ఆత్మీయుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

## యూత్ కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ కోశాధికారి కుమ్మరి అన్వేష్ సతీమణి కుమ్మరి నీతూ ఇటీవల అకాల మరణం చెందారు. ఆమె మరణం పట్ల హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం అన్వేష్ కుటుంబాన్ని స్వయంగా కలిసి పరామర్శించారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఆయన, ఇనగాల ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.





# కాశిబుగ్గ చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ కాశిబుగ్గ లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలులుగా కాశిబుగ్గ నుండి పలు గ్రామాలకు వెళ్లే బాటసారిలకు మినరల్ వాటర్ తో చల్లని త్రాగునీరు ఫ్రిడ్జ్ ద్వారా అందిస్తూనే ప్రతిరోజు మజ్జిగ దాతల సహకారంతో బాటసారిలకు అందజేస్తూమినరల్ వాటర్ శాశ్వత దాత గా రామనాథం రఘు కిషోర్ – ప్రవీణ దంపతులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా మొదటి రోజు మజ్జిగ దాత గా వంగరి కళ్యాణివారి భర్త అయిన కీర్తిశేషులు వంగరి ప్రవీణ్ కుమార్ జ్ఞాపకార్థంగా ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్తక సంఘం ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ భయ్యా స్వామి,19వడివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుళ్ళపల్లిరాజ్ కుమార్, లక్ష్మి గణపతి సహకార పరపతి సంఘం అధ్యక్షులు వంగరి రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి మండల సురేష్ కుమార్, కోశాధికారి దుస్సా కృష్ణ , ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, క్యాతం రవీందర్, కాశిబుగ్గ వర్తక సంఘం కార్యవర్గ సభ్యులు, లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి చరణ్‌పై దుష్ప్రచారం మానుకోండి

**మహా వరంగల్ బ్యూరో:** ఇటీవల ప్రచార మాధ్యమాలలో నిరపరాధ విద్యార్థి పై కక్షపూరిత దుష్ప్రచారం చేస్తున్నారని విద్యార్థి జీవితాన్ని నాశనం చేసే కుట్ర చేస్తున్న ఇనుముల రమేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని దేవులపల్లి రజిత పోలీసులను కోరారు. ఈ సందర్భంగా దేవులపల్లి రజిత ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి రజిత మాట్లాడుతూ... తన కుమారుడు దేవులపల్లి చరణ్ ఒక విద్యార్థి అని అతనికి ఎటువంటి మద్యపానం, గంజాయి వంటి చెడు అలవాట్లు లేవని అయినప్పటికీ వ్యక్తిగత కక్షతో ఇనుముల రమేష్ అలియాస్ లోక్ సత్తా రమేష్ అనే వ్యక్తి కావాలనే కుట్ర పన్ని, చరణ్ పై అసత్య ఆరోపణలు చేస్తూ గంజాయి మత్తులో పడమర కోట స్వీట్ హౌస్ ప్రాంతంలో హల్చల్ చేసినట్టుగా ఇటీవల ప్రచార మాధ్యమాలలో అసత్య ప్రచారం జరిగింది. ఈ తప్పుడు ప్రచారాన్ని సోషల్ మీడియా, లోకల్ యాప్స్ ద్వారా విస్తృతంగా వ్యాప్తి చేసి, నా కుమారుని భవిష్యత్తును చెడగొట్టే ప్రయత్నం చేస్తున్నాడు. చదువుకునే విద్యార్థి పై ఇలాంటి అబద్ధపు ఆరోపణలు చేయడం దుర్మార్గం అని మాది ఓ నిరుపేద కుటుంబం ఇలాంటి నిరాధార ఆరోపణలు చేసి మా కుటుంబాన్ని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఓ విద్యార్థి జీవితంతో ఆటలాడటం సమంజసం కాదని ఆరోపణ చేసేవారు ముందుగా తన కుమారుడు గంజాయి తాగినట్టుగా నిరూపించండి ఏ శిక్షకైనా చరణ్ సిద్ధంగా ఉన్నాడని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి అసత్య ప్రచారాలు ఆరోపణలు చేస్తున్న ఇనుముల రమేష్ అలియాస్ లోక్సత్తా రమేష్ పై వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, అతను చేసిన దుష్ప్రచారం పై పూర్తి స్థాయి విచారణ జరపాలని సంబంధిత మిల్స్ కాలనీ పోలీస్ అధికారులను కోరుతున్నాం. ఇకపై కూడా ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఆరోపణలు కొనసాగితే, చట్టపరమైన మార్గంలో ముందుకు వెళ్లి న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.





# 4వ రోజుకు చేరుకున్న గోవిందుని రథయాత్ర

## స్వామిని దర్శించుకుంటున్న భక్తజనం

**మహా వరంగల్ బ్యూరో:** ప్రసిద్ధ శ్రీ గోవిందరాజుల స్వామి వారి పెద్ద రథోత్సవం నాలుగవ రోజు నగర పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. ఈ రథయాత్ర చివరి అంకానికి చేరుకుంది , తీర్థంతో అర్చక స్వాములు వద్దనుండి స్వామి వారికి స్వాగతం పలుకగా చిన్న రథంతో దోపోత్సవం చేసి రథాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు ముదిరాజు రథసారథి చింతాకుల సునీల్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో ముందుకు నడిపించారు, అనంతరం స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ స్వామివారి రథోత్సవం ఎంతో వైభవోపేతంగా పురవీధుల గుండా కొనసాగి ఆదివారం తో రథశాల వద్దకు చేరుకుందని దీనికి సహకరించిన ముదిరాజ్ రథ సారదులకు విద్యుత్ శాఖ, మున్సిపల్, పారిశుద్ధ్య సిబ్బందికి ,మహిళలకు, యువకులకు, దాతలకు, పుర ప్రముఖులకు , పురజనులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం మార్కెట్ బొడ్రాయి, జారాతివాడ, గౌన్లవాడ, గుండ్రుల వాడ, బండి నారాయణ వీధుల మీదగా గమ్యం చేరుకుంది ,ఇట్టి కార్యక్రమంలో కొమ్ము రాజకుమార్, నరసింగాగరావు ,ముదిరాజ్ రథసారథులు పరిషత్ శ్రీనివాస్, ఆదినారాయణ, యాట ప్రతాప్, కార్తిక్, వన్నల వేణు, రాజు ,సాగర్ ,రమేష్, రాజు, నర్రా సత్యం, మాధవ్, శివ, రాజేష్ , కూరాకుల అరుణ్, తో పాటు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



04
FOLLOW: @ANNTELUGU
6-4-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## సామాజిక న్యాయానికి మార్గదర్శి డా. బాబూ జగ్జీవన్ రామ్: కలెక్టర్ డాక్టర్ సత్య శారద






**మహా వరంగల్ బ్యూరో:** సామాజిక అసమానతలు, అణచివేతలు, అన్యాయాల పై నిరంతరం పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. డా. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను వరంగల్ లోని ఎల్బీ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభించి జాతీయ గీతంతో ముగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కుల వివక్ష నిర్మూలనకు, సామాజిక న్యాయం సాధనకు డా. బాబూ జగ్జీవన్ రామ్ చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన జీవితాంతం చేసిన సేవలు చిరస్మరణీయం అని తెలిపారు. ప్రతి మనిషికి సమాన గౌరవం కలగాలని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ ప్రాసంగికమని అన్నారు. విద్య, ఉపాధిలో సమాన అవకాశాలు కల్పించడం, రాజ్యాంగ విలువలను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అమలు చేస్తున్న "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా అభివృద్ధికి అధికారులు కృషి చేస్తున్నారని, అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. వరంగల్ పౌరుషాల గడ్డగా నిలిచిందని, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరనారులు నడయాడిన ఈ నేలలో ప్రతి ఒక్కరిలో అదే చైతన్యం ఉందని పేర్కొన్నారు. సమానత్వ భావనతో జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా కులాంతర వివాహం చేసుకున్న నాలుగు జంటలకు ఒక్కొక్కరికి రూ. 2.50 లక్షల విలువైన బాండ్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. గోవిందు ప్రసన్న--మహమ్మద్, వడ్డేపల్లి నిఖిల్ కుమార్--ఎర్రెల్లి ప్రత్యూష, కూరపల్లి రాజేష్--అంతడుపుల రమ్యకృష్ణ, సులోచన దంపతులు ఈ ప్రోత్సాహకాన్ని అందుకున్నారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బిర్రు మహేందర్ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ను కోరారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తరాల సందీప్ మాట్లాడుతూ మహనీయుల సేవలను స్మరించుకునే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తోందని, బొమ్మల కట్టయ్య వంటి సామాజిక సేవకుల జయంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. మహనీయుల జయంతి ఉత్సవాలకు తగిన బడ్జెట్ కేటాయించాలని సూచించారు. మాల మహానాడు వైస్ సెక్రటరీ మన్నె బాపురావు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ చొరవతో పాఠశాలల అభివృద్ధి జరుగుతోందని, గుంటూరు పల్లి అంగన్వాడి కేంద్రం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రానికి కొత్త భవనం ఏర్పాటు చేయడంలో కలెక్టర్ చూపిన చొరవను ప్రశంసించారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్ద ఎల్లయ్య మాట్లాడుతూ డా. బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధన మన లక్ష్యమని అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కందకట్ల విజయ్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలకు గుర్తింపుగా భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు మహంకాళి యాదగిరి మాట్లాడుతూ జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సత్కరించడం ద్వారా వారికి ప్రోత్సాహం లభిస్తుందని సూచించారు. మండల పరిషత్ ప్రతినిధి మహనీయుని గొప్పతనాన్ని కవిత రూపంలో వినిపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి (రెవెన్యూ), గణేష్ (లోకల్ బాడీస్), డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో సుమ, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య







**హనుమకొండ మహా:** హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాకారం చేసేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన పార్లమెంట్‌లో దళితుల సమస్యలపై నిరంతరం గళమెత్తి, సుమారు 34 ఏళ్లపాటు ఉప ప్రధానిగా, కేబినెట్ మంత్రిగా సేవలందించిన మహానేత అని గుర్తుచేశారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తదితరులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ రూపొందించిన 2025--26 వార్షిక ఎస్సీ ప్రణాళికను ఆవిష్కరించారు. ఎంపీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమారి లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. హనుమకొండలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమిపూజ చేయడం సంతోషకరమని, వచ్చే ఏడాది విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతిని మరింత ఘనంగా నిర్వహిద్దామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థుల మధ్య ఉన్న అసమానతలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. దళిత, ప్రజా సంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల పరిస్థితులను పరిశీలించి మెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరాదని హెచ్చరించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ చేయడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, సాధారణ కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను అధిగమించి ఉప ప్రధానిగా ఎదిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దాదాపు 30 సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యునిగా, రక్షణ, వ్యవసాయ తదితర శాఖల మంత్రిగా దేశానికి విశిష్ట సేవలందించినట్లు గుర్తుచేశారు. దళితుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ సత్యపాల్ రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఎస్సీ వెల్ఫేర్ డీడీ నిర్మల, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కొంగర జగన్మోహన్, వివిధ సంఘాల ప్రతినిధులు బండారి సురేందర్, మంద కుమార్, అంకెశ్వరపు రామచంద్రారావు, పుట్ట రవి, చుంచు రాజేందర్, , బోడ డిన్న, కన్నం సునీల్, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




FOLLOW: @ANNTELUGU
6-4-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

## నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు అయూబ్

**మహా వరంగల్ బ్యూరో:** భారత దేశం గర్వించదగ్గ మహనీయులైన స్వర్గీయ బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ తెలంగాణ రాష్ట్ర ఫిలిం ఫెడరేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, 40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెల్లి రవి మైనారిటీ నాయకులు కామాలోద్దిన్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అయూబ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సేవలు స్వాతంత్రం అనంతరం భారతదేశంలో గర్వించే విధంగా అన్ని రంగాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపాడు. ముఖ్యంగా భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆనాటి ఆయన నిర్ణయాలే భారతదేశ పునాదులు అని చెప్పుకోవడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని భారత్ జగ్జీవన్ రావు కుటుంబం నిజంగా ఇవాళ భారతదేశం అందరూ కూడా గుర్తించుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అంతేకాకుండా వారి కుమార్తె మాజీ రాష్ట్రపతి మీరా కుమారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం నిజంగా కూడా సంతోషదాయకం ఇలా చెప్పుకుంటూ పోతే భారతదేశ ప్రతిష్టను ప్రపంచ నలమూలల వ్యాప్తి చెందేలా వారి కుటుంబానికి ప్రత్యేకమైన స్థానం ఉన్నదని అలాంటి మహానీయుడు అతను చూపిన బాటలలో నేడు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త నడుచుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడతాడని తెలుపుకుంటూ జగ్జీవన్ రామ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.






# డిసిసి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు ఇనగాల

**హన్మకొండ మహా:** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్గీవన్ రామ్ 118వ జయంతి ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసీసి కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు. డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు జగ్గీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి జగ్గీవన్ రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి స్టేట్ సీనియర్ఎస్సీ విభాగం వైస్ ఛైర్మన్ పేరుమాండ్ల రామకృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, పీసీసీ అబ్జర్వర్ పులి అనిల్- పులి ప్రియాంక, పలువురు సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ నాయకులు జాఫర్, సురేందర్ రెడ్డి, మహిళా నాయకురాళ్ళు, పరకాల నియోజకవర్గం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

## బిజెపి జిల్లా నాయకులు గోకె వెంకటేష్

**మహా వరంగల్ బ్యూరో:** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల అధ్యక్షుడు విప్ప సుధాకర్, డివిజన్ ఇంచార్జ్ జన్ను సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకులు గోకె వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయునికి వరంగల్ జిల్లా దేశాయిపేట లో గల అయిన విగ్రహానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానం. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, మాదాసు రాజు, జన్ను సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్షులు విప్ప సుధాకర్, మహమ్మద్ రఫీ, మండల నాయకులు మల్లికార్జున్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

